క్లుప్తంగా

ప్రైవేట్ కళాశాలలో ఫేర్‌వెల్ డే

మణుగూరురూరల్: మండలంలోని శ్రీవిద్య టెక్నో – కృష్ణవేణి జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం ఫేర్‌వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్లు పుచ్చకాయల శంకర్, బద్దం శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ నూకారపు రమేశ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో సారంగపాణి, నాగేశ్వరరావు, ప్రతాప్‌రెడ్డి, వట్టం రాంబాబు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని సాధించాలి

ములకలపల్లి: ఆర్థిక సంవత్సరం పూర్తి కావొస్తున్నందున నిర్దేశిత లక్ష్యాన్ని సాధించాలని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ బి.రమేశ్‌నాయక్ బీపీఎంలను ఆదేశించారు. మండలంలోని పలు బ్రాంచ్ కార్యాలయాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కార్యాలయ పరిధిలో స్థానికుల సహకారంతో ఖాతాలు పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట శేషు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ములకలపల్లి: ములకలపల్లి జూనియర్ కళాశాల విద్యార్థిని ఉమశ్రీ తల్లి సంధ్యకు లెక్చరర్ల బృందం రూ.10 వేలు విరాళంగా అందజేశారు. జగన్నాథపురానికి చెందిన ఉమశ్రీ తండ్రి లక్ష్మణాచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా, బుధవారం జరిగిన చారి దశదిన కర్మలో పాల్గొన్న లెక్చరర్లు, ప్రిన్సిపాల్ సులోచనారాణి సహకారంతో విద్యార్థులు, లెక్చరర్లు సేకరించిన రూ.10 వేల నగదును అందజేశారు. లెక్చరర్లు మైలగాని చంద్రమౌళి, చంద్రశేఖర్, కుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

వైద్యశిబిరాలు

మణుగూరురూరల్: మండలంలోని ఆదివాసీ గిరిజన గ్రామాలైన బుగ్గ, ఖమ్మంతోగుల్లో బుధవారం మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు నిర్వహించారు. వైద్యాధికారి శివకుమార్ గ్రామస్తులకు వైద్యపరీక్షలు చేసి మందులను పంపిణీ చేయడంతో పాటు పలువురి రక్తనమూనాలను సేకరించారు. అనంతరం ఇళ్లను సందర్శించి గ్రామస్తులకు సూచనలు ఇచ్చారు. అలాగే, జాతీయ కుష్ఠు వ్యాధి అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గ్రామస్తులకు వ్యాధి గురించి వివరించారు. కార్యక్రమంలో లింగ్యానాయక్, పుష్పరాణి, రాంప్రసాద్, రవి, కౌసల్య, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో నేత్రాలయ ఐ కేర్, ఆప్టికల్స్ నేతృత్వంలో బుధవారం నుంచి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారం రోజులపాటు నిర్వహిస్తున్నామని ఎక్సలెంట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎండీ ఖాదర్ తెలిపారు. పిల్లలు, పెద్దలు ఉచితంగా కంటి పరీక్షలు చేసుకోవచ్చని, కళ్లజోళ్లను సైతం సబ్సిడీలో ఇస్తామని తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సీఐని కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం సీఐగా బాధ్యతలు చేపట్టిన బొడ్డు అశోక్‌ను బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సీఐని సన్మానించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, జెడ్పీటీసీ తెల్లం సీతమ్మతోపాటు కణితి రాముడు, జానీపాషా, దామెర్ల శ్రీనివాసరావు, మోత్కూరి శ్రీకాంత్, జిలకర గంగరాజు, కెల్లా శేఖర్, పోడియం సుబ్బారావు, లంక శివ, నరేంద్ర, మునీంద్ర పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

ములకలపల్లి: మండలంలోని రింగిరెడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మపేట క్లస్టర్ సీడీపీఓ జ్యోతి పాల్గొని పౌష్టికాహారం ఆవశ్యకత, గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి సంజీవ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సామ్రాజ్యం, కార్యకర్తలు వసంత, రాజేశ్వరి, సీత పాల్గొన్నారు.

వివరాలు తెలపండి

భద్రాచలంఅర్బన్: గృహజ్యోతి పథకం అమలుకు గాను వినియోగదారులు ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ నంబర్లను విద్యుత్ సర్వీస్ నంబర్‌తో అనుసంధానం చేయించుకోవాలని ఏఈ రాజారావు సూచించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ బిల్లు తీసే సమయాన సిబ్బందికి ఆధార్, రేషన్ కార్డు నంబర్లను ఇవ్వాలని తెలిపారు. కాగా, ఈ విషయమై పట్టణంలో ఉద్యోగులు మైక్‌ల ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్నారు.

విజయవంతం చేయండి

గుండాల: ములుగు జిల్లా మేడారంలో ఈ నెల 13వ తేదీన నిర్వహించే ఆదివాసీ సంస్కృతి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన సమ్మేళనం కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. సమ్మేళనానికి ఆదివాసీలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. పూనెం శ్రీను, వజ్జ ఎర్రయ్య, మోకాళ్ల కన్నయ్య, సాంబయ్య, గోవింద నర్సింహారావు, కిషన్‌రావు, చింత వెంకటేశ్వర్లు, మాడె సంతోష్, పాపయ్య, కిరణ్ పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారులకు ఫస్ట్ టాస్క్!

- గ్రామాల్లో మొదలైన ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్
- పంచాయతీలను వేధిస్తున్న నిధుల కొరత



దుమ్ముగూడెం: మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మి



చండ్రుగొండ: తిప్పనపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు



బూర్గంపాడు: గ్రామసభలో పాల్గొన్న ఎంపీపీ



అశ్వారావుపేటరూరల్: మాట్లాడుతున్న ఎంపీపీ

బూర్గంపాడు: గ్రామపంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ నెల 2వ తేదీ నుంచి ప్రత్యేక అధికారుల పాలన మొదలు కాగా.. ప్రభుత్వం గ్రామాల్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించింది. ఈ మేరకు బుధవారం గ్రామసభలు నిర్వహించగా, 15వ తేదీ వరకు డ్రైవ్ నిర్వహించనుంది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏటా జూన్, జూలైలో పల్లెప్రగతి పేరిట ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించగా.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌కు శ్రీకారం చుట్టింది. అయితే, కొత్తగా బాధ్యతలు చేపట్టిన ప్రత్యేకాధికారులు ఏ మేరకు సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తారో వేచిచూడాలి.

నిధులేవి?

గతంలో ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు పెట్టినప్పుడు అందుకు గాను ప్రభుత్వం ముందుగానే గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించేది. ప్రస్తుతం గ్రామపంచాయతీల్లో నిధుల లేమితో పనుల నిర్వహణ ఇబ్బందిగా మారింది. ఇప్పటికే చేసిన పనులకు రూ.లక్షల్లో బిల్లులు పెండింగ్ ఉండగా.. ఎస్‌ఎఫ్‌సీ నిధులు ఐదు విడతలుగా అందలేదు. దీంతో నిధులు లేక పనుల నిర్వహణపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఇక ప్రత్యేక అధికారులుగా తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, విద్యాశాఖ అధికారులను నియమించినా ఇంకా చెక్‌పవర్ ఇవ్వలేదు. దీనికి తోడు శాఖలవారీ విధులను నిర్వర్తిస్తూనే అదనంగా గ్రామపంచాయతీ పాలనపై దృష్టి పెట్టాల్సి రావడం అధికారులకు సవాల్‌గా నిలవనుంది.



భద్రాచలంఅర్బన్: పూడిక తీస్తున్న కార్మికులు

పారిశుద్ధ్య సమస్యపై ప్రత్యేక దృష్టి

అశ్వారావుపేటరూరల్: గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య సమస్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీఎల్‌పీఓ రాజీవ్‌కుమార్, ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి సూచించారు. అశ్వారావుపేట మేజర్ పంచాయతీతోపాటు మండలంలోని వివిధ గ్రామపంచాయతీల్లో బుధవారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభల్లో వారు మాట్లాడారు. సభల్లో ప్రత్యేకాధికారులు కృష్ణప్రసాద్, జి.శ్రీనివాసరావు, సీతారామారాజు, స్వప్న, నవీన్, కృష్ణ, ఈఓ హరికృష్ణ, కార్యదర్శులు పాల్గొన్నారు.

భద్రాచలంలో..

భద్రాచలంఅర్బన్: భద్రాచలంలోని పలు కాలనీల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు డ్రెయినేజీల్లో పూడిక తీయడంతో పాటు రోడ్లను శుభ్రం చేశారు. కార్యక్రమాలను గ్రామపంచాయతీ ఈఓ శ్రీనివాసరావు పర్యవేక్షించారు.



మణుగూరు రూరల్ : కూనవరం జీపీలో బోర్‌ను పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి

మణుగూరు మండలంలో...

మణుగూరురూరల్: మణుగూరుతో పాటు మండలంలోని పలు పంచాయతీల్లో బుధవారం నుంచి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా డ్రెయినేజీలను శుభ్రం చేయడమే కాక తాగునీటి పైపులైన్ల లీకేజీలకు మరమ్మతులు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో గ్రామస్తులకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు.

ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

అన్నపురెడ్డిపల్లి: ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామా ల్లో అధికారులు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో బు ధవారం అధికారులు గ్రామసభలు నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో సమస్యలను గుర్తించడమే కాక పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమాలను ఎంపీడీఓ అన్నపూర్ణ పర్యవేక్షించారు.



అన్నపురెడ్డిపల్లి: మాట్లాడుతున్న ఎంపీడీఓ అన్నపూర్ణ

దుమ్ముగూడెంలో..

దుమ్ముగూడెం: మండలంలోని పలు పంచాయతీల్లో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ సందర్భంగా బుధవారం గ్రామసభలు నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో సమస్యల పరిష్కారంపై ప్రణాళికలు రూపొందించారు. మండలంలోని గౌరారం గ్రామసభలో ఎంపీపీ రేసు లక్ష్మి మాట్లాడగా జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీడీఓ ముత్యాలరావు, తహసీల్దార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చండ్రుగొండలో..

చండ్రుగొండ: మండలంలోని పంచాయతీల్లో పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్ మొదలైంది. తొలిరోజు గ్రామసభలు నిర్వహించి చేయనున్న కార్యక్రమాలను వివరించారు. స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, తహసీల్దార్ సాదియాసుల్తానా, ఎంపీడీఓ రేవతి తదితరులు పాల్గొన్నారు.

వినతులు

సమస్యలు పరిష్కరించాలని..

భద్రాచలంటౌన్: భద్రాచలంలోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఎంఈఓకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్ మాట్లాడుతూ.. సీడబ్ల్యూఎస్‌ఎన్ శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు ఐదు రోజులు సీసీఎల్ఎస్ మంజూరు చేయాలని, టెన్త్ పరీక్షల విధులు నిర్వర్తించిన వారికి ఇంటర్ పరీక్ష విధులు అప్పగించొద్దని కోరారు. కార్యక్రమంలో శ్రీను, ఆశాలత, రాజ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు క్రమం తప్పకుండా చెల్లించాలని..



చర్లరూరల్: ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న దివ్యాంగులు

చర్లరూరల్: దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు ప్రతీనెలా పింఛన్ సక్రమంగా అందేలా చూడాలని దివ్యాంగుల సంఘం నాయకులు కోరారు. ఈ సందర్భంగా బుధవారం ఎంపీడీఓ జి.రవీంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. రెండు నెలలు గడిచాక ఒక నెల పెన్షన్ మాత్రమే ఇస్తుండడంతో ఇక్కట్లు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇకనైనా ప్రతినెలా పింఛన్లు వచ్చేలా అధికారులు చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో రేగళ్ల సుధాకర్, జి.వెంకటేశ్వర్లు, కేశవులు, నాగమణి, సురేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోడు పట్టాలపై..

అశ్వారావుపేటరూరల్: మండలంలోని బచ్చువారిగూడెం పరిధిలోని చిన్నొడిగుంపులో ఎదుర్కొంటున్న పోడు పట్టాల సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా బుధవారం ఎంపీడీఓ జి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. 2004లో పోడు నరికి వ్యవసాయం చేస్తుండగా, బీఆర్‌ఎస్ హయాంలో పట్టాలు మంజూరయ్యాయని తెలిపారు. కానీ, ఇప్పుడు కొందరు వ్యక్తులు గొడవలు సృష్టిస్తూ, వ్యవసాయాన్ని అడ్డుకుంటున్నారని చెప్పారు. ఈ అంశంపై అధికారులు సమగ్ర విచారణ చేయించి తమకు న్యాయం చేయాలని గిరిజనులు కోరారు. కార్యక్రమంలో మహాలక్ష్మి, జె.సుబ్బలక్ష్మి, సీహెచ్ రామయ్య, రాములమ్మ, జె.వరలక్ష్మి, సీహెచ్ ముత్తయ్య, పి.వెంకమ్మ, జె.సుజాత, జె.లక్ష్మి, సమక్క తదితరులు పాల్గొన్నారు.

విప్లవకారులంతా ఏకమవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నేత గుమ్మడి నర్సయ్య

మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

గుండాల: భారతదేశంలో ఫాసిస్ట్ ప్రమాదం పెరుగుతోందని, ఈ తరుణంలో విప్లవకారులంతా ఏకమై పోరాడాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆరు నెలలుగా దేశంలోని మూడు విప్లవ పార్టీలు ఐక్యత చర్చలు కొనసాగిస్తున్నాయని, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా, సీపీఐ (ఎంఎల్) ఆర్ఐ, పీసీసీ సీపీఐ (ఎంఎల్), పార్టీలు ఏకమవ్వాలని నిర్ణయించామని, అందులో భాగంగానే ఐక్యత మహాసభలను మార్చి 3, 4, 5 తేదీల్లో ఖమ్మంలో నిర్వహిస్తామని వెల్లడించారు. పార్టీ కార్యకర్తలు రెండు నెలల పాటు ప్రచారం, నిర్మాణం, ఫండ్ సేకరణలో తలమునకలయ్యారన్నారు. మారిన పరిస్థితులకనుగుణంగా విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకుంటాయని చెప్పారు. కార్యక్రమంలో నాయిని రాజు, ఈసం శంకర్, యాకూబ్ షావలి, బోసు, వాంకుడోత్ అజయ్, బుర్ర వెంకన్న, కొమరం శాంతయ్య, బొర్ర వెంకన్న, సూర్నపాక రామ్మూర్తి, కిరణ్, కాంపాటి పృథ్వీ, రాజు, కోడూరు జగన్, మోకాళ్ల పాపారావు, ఈసం కృష్ణ, మోకాళ్ల ఆజాద్, ఈసం లక్ష్మీనారాయణ, పూనెం లక్ష్మయ్య, ఊకె శ్రావణ్, మోకాళ్ల పోతయ్య తదితరులు పాల్గొన్నారు.

యంత్రాల పనితీరును పర్యవేక్షించాలి



మాట్లాడుతున్న జీఎం రాంచందర్

మణుగూరుటౌన్: బొగ్గు సరఫరా, రవాణాలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా యంత్రాల పనితీరును అనుక్షణం పర్యవేక్షించాలని ఏరియా జీఎం, మల్టీ డిపార్ట్‌మెంట్ బృందం కన్వీనర్ దుర్గం రాంచందర్ అన్నారు. ఈ నెల 10వ తేదీ వరకు మన సంస్థ, మన బొగ్గు, మన బాధ్యత అనే అంశాలపై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం కేసీహెచ్‌పీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బొగ్గు రవాణాలో కేసీహెచ్‌పీ కీలకపాత్ర పోషిస్తున్నదని తెలిపారు. అనంతరం కేసీహెచ్‌పీ ద్వారా రవాణా చేసిన బొగ్గు వివరాలు వివరించడంతో పాటు కార్మికులు పనిలో తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం ఏరియా స్టోర్‌లోని అన్ని విభాగాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో వీసం కృష్ణయ్య, నర్సిరెడ్డి, వీరభద్రరావు, సలగల రమేశ్, వెంకట్రావు, అనురాధ, మదన్‌నాయక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చదువులో ప్రతిభతోనే మంచి భవిష్యత్

అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట: ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ చదువులో ప్రతిభ కనబరిస్తే విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సూచించారు. మండలంలోని పెద్దగొల్లగూడెం గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను బుధవారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున శ్రద్ధగా చదువుకుని వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. అనంతరం మల్కారంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ సోయం ప్రసాద్, హెచ్‌ఎం విజయలక్ష్మితో పాటు చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, సాయిల నర్సి, నాయుడు శ్రీను, ఏసుమణి, రొయ్యల కుమార్ పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

ఎరుకల కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి

చర్లరూరల్: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎరుకల కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎరుకల కులవృత్తుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కండెల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వనం పుల్లయ్య డిమాండ్ చేశారు. బుధవారం నాయకులకాలనీలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. సంచార జీవితం సాగిస్తూ వాల్మీకి వారసులుగా ఉన్న ఎరుకల కులస్తులను ఎన్నికల సమయంలో తప్ప మళ్లీ పట్టించుకునే నాథుడే కరవయ్యారని వాపోయారు. ఐటీడీఏ తరఫున అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారి జీవన శైలి మార్పునకు కృషి చేయాలని కోరారు. అనంతరం చర్ల మండల ఎరుకల సంఘాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్ష, కార్యదర్శులుగా కండెల పోచయ్య, జగన్నాథం, పెద్ద ముత్యాలు, కోశాధికారిగా కండెల నగేశ్, గౌరవ అధ్యక్షులుగా కండెల సమ్మయ్యను ఎన్నుకున్నారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ



సైకిళ్లు అందజేస్తున్న రాఘవరావు

దుమ్ముగూడెం: మండలంలోని నర్సాపురంలో సూదిరెడ్డి నాగిరెడ్డి – ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా) ఆధ్వర్యాన ఆలపాటి క్రాంతికిరణ్ బుధవారం సైకిళ్లు పంపిణీ చేశారు. దూరప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఇబ్బంది పడకుండా సైకిళ్లు అందజేసినట్లు తెలిపారు. త్వరలోనే పాఠశాలలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం సీహెచ్.అనిల్‌కుమార్‌తో పాటు వాసిరెడ్డి రాఘవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రమాబాయికి ఘన నివాళి

మణుగూరురూరల్: బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రమాబాయి అంబేడ్కర్ జయంతిని బుధవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ నల్లగట్ల రఘు, జిల్లా అధ్యక్షులు నడిపింటి మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి బూర్గుల కరుణాకర్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కేసుపాక కృష్ణ, జిల్లా ఈసీ మెంబర్ పాక వెంకటేశ్వర్లు, నియోజవకర్గ అధ్యక్షుడు పీక మల్లికార్జున్‌రావు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పాయం సింగరాజు, కుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



గుండాల: మాట్లాడుతున్న ఎన్‌డీ నాయకుడు మధు

బూర్గంపాడు: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు కోరారు. బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ ఆవరణలో బుధవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు జక్కుల రాంబాబు, ఇర్పా సతీశ్, మందా నాగరాజు, కేసుపాక రమేశ్, అలవాల కోటేశ్వరరావు, మందా సంపత్, బర్ల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చెట్టుపల్లిలో ర్యాలీ

గుండాల: కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఈ నెల 16వ తేదీన చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని న్యూడెమొక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఆవునూరి మధు పిలుపునిచ్చారు. గుండాల మండలం చెట్టుపల్లిలో బుధవారం ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ చేపట్టే సమ్మెలో అన్నివర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. సమావేశంలో నాయకులు యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్య, అరెం నరేశ్, మల్యాల మల్లేశ్, పూనెం శ్రీను, లింగన్న, ఉపేందర్, మల్లయ్య, రాములు, ఇర్ప రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

హక్కులు కాలరాస్తున్నారు..

చండ్రుగొండ: కార్మికుల, కర్షకుల హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని న్యూడెమొక్రసీ నాయకుడు ఎస్కే ఉమర్ విమర్శించారు. చండ్రుగొండలోని సీపీఎం కార్యాలయంలో బుధవారం జరిగిన వామపక్ష పార్టీలు, కార్మికసంఘాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 16న చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. నాయకులు పెద్దిని వేణు, విప్పర్ల వెంకటేశ్వర్లు, బొర్రా కేశవులు, వరికూటి వెంకట్రావు, జడ శ్రీను, తోలెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు సహకరించాలి

ములకలపల్లి: కార్మికుల సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో ఈ నెల 16న నిర్వహించే సమ్మెకు సహకరించాలని జీపీ కార్మికుల మండల అధ్యక్షుడు చిక్కుల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ములకలపల్లి జీపీ కార్యదర్శి రవికి బుధవారం వినతిపత్రం అందజేశాక ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గంటా శ్రీనివాసరావు, వర్కా రుక్మాంగధర్ రావు, మేకల రమేశ్, కె.సతీశ్ పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

చర్ల: కార్మిక, కర్షకుల హక్కుల రక్షణ కోసం ఈ నెల 16న నిర్వహిస్తున్న సమ్మెను విజయవంతం చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమ్మెలో అన్నివర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. సమావేశంలో నాయకులు ఆంధ్ర వామనరావు, పాలెం చుక్కయ్య, బోడా సందీప్, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు. కాగా, సమ్మె విజయవంతం చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యాన మండల కేంద్రంలో ప్రచారం చేయగా, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కొలగాని బ్రహ్మాచారి మాట్లాడారు. అనంతరం వివిధ శాఖల అధికారులకు సమ్మె నోటీసు అందజేశారు. నాయకులు జయశీల, శ్యామల వెంకటేశ్వర్లు, చిలకమ్మ, పద్మ, త్రివేణి, సరిత తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

చర్లరూరల్: చర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా అధికారులు నివేదిక సమర్పించగా, అభివృద్ధి పనులు, సమస్యలపై ప్రజా ప్రతినిధులు సమీక్షించారు. సమావేశంలో ఎంపీపీ జి.కోదండరామయ్య, ఎంపీడీఓ జి.రవీంద్రప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ భరణిబాబు తదితరులు పాల్గొన్నారు.

అటవీ భూముల లీజు రద్దు చేయాలి

ములకలపల్లి: అటవీ అభివృద్ధి సంస్థ (టీఎస్‌ఎఫ్‌డీసీ) వ్యవహరిస్తున్న తీరు పర్యావరణానికి ప్రమాదంగా మారిందని ఆదివాసీ హక్కుల సంస్కృతి సంప్రదాయం, వనరుల పరిరక్షణసమితి నాయకులు సోయం బాబూరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఎస్‌ఎఫ్‌డీసీ మండలవ్యాప్తంగా 8 వేల ఎకరాలు లీజుకు తీసుకుందన్నారు. ఇందులో ఎకరాకు కేవలం రూ.8 చెల్లిస్తూ జామాయిల్ తోటలను పెంచుతున్నారని తెలిపారు. జామాయిల్ పెంపకంతో సంస్థ ఆదాయాన్ని ఆర్జిస్తుండగా.. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటున్నందున వెంటనే లీజ్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కుంజా కృష్ణ, కారం వెంకటేశ్, మడివి రాము, తాటి రవి, ఈసం విజయరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాబూరావు